టీజేయు మండల అధ్యక్షునిగా గట్టికొప్పల శ్రీనివాస్
వివరాలు 8లో

సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 30, మే 2024 పేజీలు - 8

# నిర్ణీత గడువులోపు ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

## అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : అమ్మ ఆదర్శ పాఠశాలకు సంబంధించిన పనులను అధికారులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పూర్ణ చందర్ అన్నారు. బుధవారం ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద ప్రతి స్కూల్లో విద్యుత్, నీటి సమస్య, టాయిలెట్, పెయింటింగ్ వర్క్ కొన్ని పనులు ప్రభుత్వం మంజూరు చేశాయని వాటిని నాలుగవ తారీకు లోపు పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండలంలో 30% స్కూళ్లలో పనులు చురుకుగా జరగడంలేదని వాటి మీద ఫోకస్ చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనంలో మహిళా శక్తి సెంటర్‌ను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహించాలని వారికి జీవనోపాధి కల్పించడం కోసం విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ కుట్టించే కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. మహిళా సంఘాలకు కాకుండా వేరే ఇతర ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మండల వ్యాప్తంగా 2300 మంది విద్యార్థులకు ఈ స్కీం ద్వారా ప్రభుత్వం దుస్తులను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ బిక్షపతి, ఎంపీడీవో మునయ్య , మండల విద్యాధికారి గురువారావు, ఏపీఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# మాకు అడ్డు ఎవరు....?

- ఇష్టారీతిన మద్యం దిగుమతి లోడ్
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- మండల కేంద్రంలో నడి బొడ్డున ఉన్న వైన్ షాపులను ఊరి బయటకు మార్చుటలో అధికారులు నిర్లక్ష్యం..?



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రం లోని చిట్యాల రోడ్‌కు ఉన్న వైన్ షాపు నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. మంగళవారం సాయంత్రం నల్గొండ బెవరేజేస్ డిపో నుండి వచ్చిన మద్యం లోడ్ దిగుమతి చేసుకోనుటలో పూర్తిగా విఫలం అయ్యారని వాహనదారుల నుండి విమర్శలు వస్తున్నాయి. రోడ్‌కు అడ్డంగా మద్యం సరుకు లోడ్ వాహనాన్ని పెట్టి షాప్‌లోకి దిగుమతి చేస్తున్నారు. దీంతో దిగుమతి చేసుకున్నంత సేపు బారి వాహనాలు పక్కకు ఆపుకోనీ ఇబ్బందులకు గురవుతున్నట్లు వాపోతున్నారు. కొంత మంది వాహనదారులు ఇరుకుగా అన్న స్థలం గుండా వెళ్ళడం వలన ఎదురుగా వస్తున్న వాహనాలకు అడ్డు తగులుకొని తగువు లాడుతున్నట్లు తెలుస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే పలుమార్లు మండల కేంద్రం నడి బోడ్డున వైన్ షాపులను ఊరి చివరికి మార్చాలని కొంత మంది ప్రజా సం ఘాల నాయకులు అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఉపయోగం లేదని పలువురు మండల వాసులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాపులను ఊరి చివరి మార్చుటలో ఎక్సైజ్ శాఖ అధికారులు ముడు పులు తీసుకొని మార్చడం లేదని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులు ఇంత నిర్లక్ష్యం ఉండటం వెనుక మతలబు ఏమిటి అని ప్రజలు, వాహనదారులు ప్రశ్నిస్తు నట్లు తెలుస్తుంది. సాయింత్రం అయం దంటే చాలు రోడ్ గుండా వెళ్లే మహిళలు బిక్కు బిక్కుమని వెళుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే చిట్యాల రోడ్‌కు మధ్యన వైన్ షాపులు ఉండటం వలన చాలా ఇబ్బందులకు గురి అవుతున్నమని చుట్టూ పక్కన షాపు యజమానులు కూడా ఆవేదన చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు పట్టించుకోని మండల కేంద్రం నడి బొడ్డున ఉన్న వైన్ షాపులను ఊరి చివరికి మార్చి ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులకు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# మల్లిరెడ్డిని పరామర్శించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ నందు నాగార్జునసాగర్ ఎడమ కాలువ మాజీ వైస్ చైర్మన్, మల్గిరెడ్డి లింగారెడ్డిని పరామర్శించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. ఈ కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, జిల్లా కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్, హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,ముస్లిం మైనార్టీ నాయకులు అంజాద్, సి.కె యూత్ అధ్యక్షులు బండి రమేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మద్ది మడుగు మార్క్, పొదిల మల్లయ్య, ముజ్జ శ్రీహరి, శివరామయ్య, లింగాల రవి,శ్రీనివాస్ నాయక్, మాధవరం నరేందర్ రావు, చిందే లక్ష్మణ్, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31లోపల ధాన్యం పూర్తిగా కొనుగోళ్లు చేయాలి

## - కలెక్టర్ హనుంత్ కే.జండగే



భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః రైతుల దగ్గర నుంచి అధికారులు ఈనెల 31వ తేదిలోపల ధాన్యంను పూర్తిగా కొనుగోళ్లు చేయాలని ఆదేశించారు. బుదవారం పోచంపల్లి మండలం శివారెడ్డిగూడెం ధాన్యం కొనుగోళ్లు కేంద్రంను జిల్లా కలెక్టర్ సందర్శించి సంబందింత అధికారులతో ఈనెల 31లోపల పూర్తిగా కోనుగోళ్లును చేయాలని ఆదేశించారు. అనంతరం రామలింగాలపల్లి గ్రామములోని కాన్యకసనమేశ్వర రైస్ మిల్లును ధాన్యం ఆన్‌లోడింగ్ పనులను పరిశీలించారు. త్వరగా ధాన్యంను ఆన్‌లోడ్ చేసుకుని లారీలను తిరిగి లోడింగ్‌కు పంపాలని సూచించారు. ట్రక్ షీట్లను వెంటనే నయోద్ చేయాలని,రైతుల ఖాతాలలో డబ్బులు త్వరగా పడేలా చూడాలని ఆదేశించారు.వీరితో పాటు సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ గోపికృష్ణ,జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బ తిన్న ఇండ్లకు నష్ట పరిహారం ఇవ్వాలి



## జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణం 3వ వార్డులోని లేప్రసీ కాలనీ, శేషమ్మ గూడెంలో మొన్న వచ్చిన గాలివానకు, అకాల వర్షాల కారణంగా వారు నివసిస్తున్న దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి బాదితులను ఆర్థికంగా ఆదుకుంటాం అని భరోసా కల్పించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి, జిల్లా పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, పట్టణ కార్యదర్శి పగిడి మహేశ్, వార్డు ఇన్చార్జి ప్రభంజన్, శరత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పును తీసుకువచ్చేం దుకుగాను అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేయాలని హైదరా బాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన డ్రింకింగ్ వాటర్,మైనర రిపేర్లు,టాయిలెట్స్, విద్యుదీకరణ, బాలికలకోసం కొత్తగా టాయిలెట్ల ఏర్పాటు పనుల పురోగతి,బడిబాట, టెస్ట్‌బుక్స్,నోట్ బుక్స్,యూనిఫారమ్ తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను లక్ష్యంగా నిర్దేశించుకుని జూన్,10లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనలో భాగంగా 384 చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్,మైనర్ రిపేర్లు, బాలికలకోసం టాయిలెట్స్,విద్యుదీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తి అయ్యావని,ఇంకా ఎన్ని చేపట్టవల్సి ఉన్నవి,వాటిని ఏప్పటిలోగా పూర్తి చేస్తారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్,4వ తేదిన ఎన్నికల ఫలితాలు,ఇతరత్రా పనులన్నికలిపి,జూన్,7వ తేదివరకు, ఆతర్వాత జూన్,10వ తేదివరకు ఈ పనులన్ని పూర్తి చేయాలని,జూన్,3వ తేదినుంచి పెద్ద ఏత్తున కార్యక్రమాలు చేపట్టాలని, మురికివాడల్లోనున్న పిల్లలు బడిబాట పట్టేలా ప్రధానోపాధ్యాయులు చూడాలని,ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పెద్ద ఏత్తున చేరేటట్లు చూడాలన్నారు. ఆరు సంవత్సరాలనుంచి పిల్లలను అంగన్‌వాడి కేంద్రాల్లో చేరేటట్లు చూడాలని, డ్రాప్ ఆవుట్ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సి.డి.పి.ఓ.లను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల ప్రారంభం రోజున బెలూన్స్ పెట్టి పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని, టెక్ట్‌బుక్స్,నోట్ బుక్స్,యూనిఫారంలను పంపిణీ చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్,కదిరవన్ పొలాని, డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, టి.జి.డబ్ల్యు.ఐ.డి. ఏగ్జిక్యూటీవ్ ఇంజనీర్ షఫిమియా, టిజిఎంఎస్.ఐడిసి,ఈ.ఈ. చలప తిరావు,నాయుడు,ప్రత్యేక అధికారులు, డిప్యూటీ ఐ.ఓ.స్,డిప్యూటీ ఈ.ఓ.లు,ఏ.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడులకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీని ఆహ్వానించడం శుభ పరిణామం-కె. వెంకటేష్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్,2వ తేదిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనివిని ఏరుగనిరీతిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీని ఆహ్వానించడంతో ఎంతో శుభ పరిణామని కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గం ఇన్‌ఛార్జీ కె. వేంకటేష్ అన్నారు. ఆనేద దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాష్ట్ర సాధనకోసం ప్రత్యేకంగా ఉధ్యమాలు చేపట్టి,తమ ప్రాణాలను త్యాగం చేయడంతో,వారి త్యాగాలను గుర్తించిన నాటి యు.పి.ఏ. ఛైర్మన్ సోనియాగాంధీ కృషి,పట్టుదలవల్ల పార్లమెంట్‌లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లును ప్రవేశపెట్టి బిల్లును ఆమోదించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశంకోసం తన భర్త రాజీవ్‌గాంధీ మరణించిన తర్వాత ఎంతో గుండె ధైర్యంతో దేశ ప్రజలకోసం నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని, తన కుమారుడు రాహుల్ గాంధీని, కుమార్తె ప్రియాంక గాంధీని దేశ ప్రజలకు సేవలు అందించేందుకు ప్రజల తరపున న్యాయంకోసం పోరాడేందుకు ముందుండి నడిస్తున్నారని ఆయన చెప్పారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్-3ద్వారా కల్పించిన వెసులుబాటుతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కార కురాలైన సోనియాగాంధీని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏల్లప్పుడు రుణపడి ఉంటారని, ఆయన తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియాగాంధీని ఆహ్వానించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకివెళ్ళి ఆమెనుకల్సి ఒప్పించడం ఎంతో సంతోషకరమని,స్వార్థ రాజకీయాలకోసం సోనియాగాంధీని విమర్శించడం బి.జె.పి.,బి.ఆర్.ఎస్.నేతలకు తగదని ఆయన హెచ్చరించారు.

## ఇళ్ళ తాళాలను పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు ఘరానా నిందితులను అరెస్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఇళ్ళ తాళాలను పగులగొట్టి చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు ఘరానా నిందితులను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి,వారివద్దనుంచి సుమారు ఆరు కోట్లకుపైగా వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి నగర టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ నిందితులకు సంబంధించిన పూర్తి వివరాల వెల్లడించారు.నాగర్‌కర్నూల్ జిల్లా తూంకుంట గ్రామానికి చెందిన రత్లవత్ శంకర్ నాయక్ (31),మహబూబ్‌నగర్ జిల్లా దేవర్‌కద్ర ప్రాంతానికి చెందిన బంద్రావల్లి రాకేష్ (21)లు స్నేహితులు. వీరిద్దరు తాగుడుకు,గంజాయి సేవనంకు,దుర వ్యసనాలకు అలవాటుపడి, సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు తాళాలు ఉన్న ఇళ్ళను గుర్తించి,రాత్రిపూట ఇంటి తాళాలను విరగ్గొట్టి చోరీలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్నారు. వీరిద్దరికి గతంలో నేర చరిత్ర ఉంది,నేరాలకు అలవాటుపడ్డ వీరిద్దరిమీద హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులు నమోదు అయి తప్పించుకుని తిరుగుతున్నట్లు డి.సి.పి. తెలిపారు. విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు నిఘా ఉంచి,చాకచక్యంగా వీరిద్దరిని పట్టుకుని,సుమారు 6కోట్ల 70వేల విలువైన బంగారు,వెండి అభరణాలు,ఓ యమహా ద్విచక్రవాహనం,మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎన్. రామకృష్ణ, ఎస్.ఐ.లు డి. శ్రీకాంత్‌గౌడ్ సెంట్రల్ జోన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం : కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి





జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2వ తేదిన ఘనంగా నిర్వహించనున్నట్లు కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి తెలిపారు. బుదవారం కార్పోరేషన్ కార్యలయంలో సమావేశం ఏర్పాటు చేసి ఏర్పాట్లపై పలు సూచనలు వివిధ విభాగాల అధికారులకు చేశారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవోపేతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో డీఈ మాదవచారి, ఆర్వో ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు, టిపిఎస్, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్, భగత్ సింగ్ నగర్, హెచ్ఎంటి లోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు బుధవారం మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో జూన్ 2 వ తేదీన జరిగే ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ దేవేందర్‌పై మనువాదులు, పాపిస్టుల మానసిక దాడిని ఖండించిన ప్రజా సంఘాలు

ఆల్వాల్, మేజర్ న్యూస్ : విముక్త చిరుతల కచ్చి పార్టీ తెలంగాణా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పాటల రచయిత, వాగ్గేయకారుడు, మచ్చ దేవేందర్ ను పాటలు పాడవద్దని, రచనలు చేయవద్దని, అంటూ భూతులు తిడుతూ పాపిస్తులు, మనువాదులు ఆయన పై చేస్తున్న మానసిక దాడులను ఖండిస్తున్నామని అనగారిన ప్రజల హక్కుల పోరాటం కమిటీ మరియు తెలంగాణ అంబేద్కర్ ఎవజన సంఘం, జాజ్జనక కలామండలి, గద్దెర్ అభిమాన సంఘాల ప్రతినిధులు తెలిపారు. బుధవారం వారువిడుదల చేసిన ప్రకటనలో మచ్చ దేవేందర్ పై తలతిక్క ప్రకటనలు మానుకోవాలని హితావు పలికారు. ఈ మనువాదులు ఆయనను ని అంతు చూస్తామని,దాడి చేస్తామని బెదిరిస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధమైన దాడిని వెంటనే మానుకోవాలని, మచ్చ దేవేందర్ పై ఈగ వాలిన దళిత ఎస్ సి, ఎస్.టి, బి. సి., ఓబిసి, మైనారిటీ, విద్యార్థి సంఘాలు చూస్తూ ఊరుకోవని, మనువాదులను దేశవ్యాప్తంగా , చేసే దాడులను, అంబెద్కర్ వాదులు ప్రజా స్వామిక వాదులు, ప్రగతి శీల వాదులు ఖండించాలని కోరారు.

## గో కాస్మో - ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్లో అంతరిక్ష పరిశోధనా ప్రదర్శన

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లిలో గల ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్ లో అంతరిక్ష పరిశోధనపై ప్రదర్శన నిర్వహిస్తున్నామని స్కూల్ యాజ మాన్యం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూలు యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం మే 31- జూన్ 2 వరకు సాయంత్రం 4 నుండి రాత్ర 10 వరకు స్పేస్షిప్లను నిర్మించడం నుండి నక్షత్రాలను చూడటం వరకు, ఈ ఈవెంట్ ఇతర వాటికి భిన్నంగా ఖగోళ అనుభవాన్ని అందిస్తుందని అన్నారు. విశ్వాన్ని అన్వేషించడానికి, సరదా కార్యకలాపాల మధ్య అంతరిక్ష అన్వేషణపై మీ అభిరుచిని పునరుజ్జీవింపజేయడానికి, అన్ని వయసుల వారికి ప్రవేశం ఉందని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం https://t.ly/VXcYg ఉచిత ప్రవేశం కలదని తెలిపారు.

## పురస్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ ; ఎ న్ టీ ఆర్ జయంతి సందర్భంగా వనపర్తి కి చెందిన గన్నోజు శ్రీదేవి శాస్త్రీయ కర్ణాటక సంగీతాన్ని బోధిస్తూ దేశ విదేశాల్లో వందలాది విద్యార్థుల ను కలిగి, కర్ణాటక సంగీత శాస్త్రాన్ని నేటి తరానికి శిక్షణ ఇస్తూ, శాశ్వతంగా వేంకటేశ్వర స్వామి దీక్ష లో ఉంటూ వికాస తరంగిణీ వంటి పలు, ఆద్యాత్మిక సాంస్కృఎతిక సంఘాల కు కర్ణాటక సంగీత శాస్త్రం లో శిక్షణ ఇస్తూ సంగీత శాస్త్ర వ్యాప్తి కి కృఎషి కి గానూ గౌరవాన్ని ప్రకటిస్తూ ఎ న్ టీ ఆర్ జయంతి సందర్భంగా నందమూరి తారక రామారావు తనయుడు ప్రము ఖ సినిమాటోగ్రాఫర్ నందమూరి మోహనకృఎష్ణ , నందమూరి రూప, కళారత్న కృష్ణ జనార్ధన్ చేతులమీదుగా స్మారక జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు.

### తాడిచెట్టు పై నుండి పడి చికిత్స పొందుతూ

## గీత కార్మికుడు మృతి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధి లోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన బాల గాని మల్లయ్య (45) గత కొన్ని రోజుల క్రితం తాడిచెట్టు పైనుంచి జారిపడి గాయాల పాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ హాస్పిటల్‌కు తీసుకు వెళ్లడం జరిగింది. వారి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం మరణించడం జరిగిందన్నారు. బాలగానే మల్లయ్య గౌడ్ గ్రామంలోని గౌడ సంఘంలో ప్రధాన పాత్ర పోషించారు. వారి మరణ వార్త విన్న గ్రామస్తులు దుఃఖ సముద్రంలో మునిగారు. అతనికి భార్య, కుమారుడు గలరు.

## ఓరుగంటి నర్సమ్మ మృతి బాధాకరం

### – కంకణాల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రానికి చెందిన ఓరుగంటి యాదయ్య మాతృ మూర్తి ఓరుగంటి నర్సమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. ఆమె మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. నాయకులు మల్లేష్, సిమర్ల కృష్ణ యాదవ్ తదితరులున్నారు.

## పగడాల పెద్దమ్మను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం

### కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన పగడాల పెద్దమ్మ ఉపాధి హామీ పని దగ్గర అకస్మాత్తుగా కింద పడడంతో ఆమె కాలు ఫ్యాక్చర్ అయి హైదరాబాద్ నవీణ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న పగడాల పెద్దమ్మను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆమె హాస్పటల్ ఖర్చుల నిమిత్తం 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పెద్దమ్మ త్వరగా కోలుకోవాలని భగవంతుడి ఆశీస్సులు ఉంటాయని ఆయన కాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల శ్రీశైలం తదితరులున్నారు.

## ఎలక్ట్రికల్ బిల్ కలెక్టర్ వేతనాలు అమలు చేయాలి

### తుమ్మల వీరారెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : విద్యుత్ శాఖ రెవెన్యూ విభాగంలో కమిషన్ పద్ధతిలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లకు కనీస వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ ఎలక్ట్రిసిటీ సూపరిండెంట్ ఇంజనీర్‌కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ గతంలో ఒక పిఆర్ కు రూరల్ ప్రాంతంలో 2-75 పైసల, టౌన్లలో రెండు రూపాయల చొప్పున కమిషన్ పద్ధతిలో ఇచ్చేవారు. దీనితో పట్టణ ప్రాంతాల్లో సుమారు నెలకు 12000, గ్రామీణ ప్రాంతాల్లో ఆరువేల రూపాయలు వచ్చేది. దీనితో గత 25 సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా 650 మంది బిల్ కలెక్టర్లు జీవనోపాధి పొందుతున్నారని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహావసరాల విద్యుత్ చార్జీలు జీరో బిల్లు రావడంతో బిల్ కలెక్టర్లకి కలెక్షన్ లేక కమిషన్ రావడంలేదని కుటుంబాలు గడవడం ఇబ్బందిగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు తిరుమల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎం పర్వత రెడ్డి, ఎస్ సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

### దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చికిత్స పొందుతూ వ్యక్తి మరణించిన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం తేది : 24-05-2024 చింతపల్లి గ్రామానికి చెందిన మామిళ్ళ వెంకటయ్య తండ్రి బజారు అను వ్యక్తి తన యొక్క మోటార్ సైకిల్ పైన వ్యవసాయ విత్తనాలు తేవడం కోసం వీటి నగర్-మాల్ వెళ్తుండగా మార్గమధ్యలో మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో, వింజమూరు గ్రామ శివారులోకి వెళ్ళగానే, అతని వెనుక నుండి ఏపీ 29 ఏటి 3141 నెంబర్ గల వ్యాగనార్ కార్ యొక్క డ్రైవర్ తన కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వెంకటయ్య నడుపుతున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో తలిగిన గాయాల వలన చికిత్స పొందుతూ బుధవారం కామినేని హాస్పిటల్-హైదరాబాద్ నందు మరణించినాడు. ఈ విషయం గురించి తేదీ: 25-05-2024 నాడు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యి దర్యాప్తు జరుగుతున్నట్టు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు. మామిళ్ల వెంకటయ్య అత్త కడారి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చింతపల్లి ఎస్సై బి యాదయ్య తెలిపారు.

## ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలుపుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు.

రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరువుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్పత్రులలో వడదెబ్బకు గురైన వారికి ఇచ్చేందుకు కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో పెట్టలేదు. ప్రభుత్వం వడగాలుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు చైతన్య కల్పించటం మరిచింది. మండే ఎండలకు ప్రాణనష్టమే కాదు ఆస్తినష్టం కూడా అధికంగానే జరుగుతున్నది. భూపాలపల్లిలో 20 గుడిసెలు, యాదగిరిగుట్టలో 75 గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. మంచిర్యాలలో షార్ట్ సర్క్యూట్‌తో వెయ్యి బస్తాల ధాన్యం కాలిపోయింది. ఆయా ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలు అందుబాటులో లేవు. కోట్లాది రూపాయలు అస్తినష్టం జరుగుతున్నది. ఇప్పటికీ అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. హైదరాబాద్ సమీపంలో ఉన్న షాద్‌నగర్‌లో.

# కాచారంలో ఐవిఎఫ్ ఆధ్వర్యంలో వైభవంగా పూజా కార్యక్రమాలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలయ నియోజకవర్గంలోని కైలాసపురం కాచారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం రేణుక ఎల్లమ్మ తల్లి ఆశ్రమంలో వైశాఖ మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. పూజా కార్యక్రమాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామా ప్రశాంతి, నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జైన వసంత శ్రీనివాస్లు హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ కొండ శైలేందర్ గుప్తా దంపతులు, ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు సామ శ్రీధర్ దంపతులు, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఐవీఎఫ్ నాయకులు లంకలపల్లి శ్రీనివాస్, పి.చంద్రశేఖర్ గుప్తాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఇటీవల నూతనంగా టీపీసీసీ ప్రచార కమిటీకో కన్వీనర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారినీ కాంగ్రెస్ పార్టీలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్నో ఉన్నత పదవులు దక్కాలని రాష్ట్రంలో యంగ్ డైనమిక్ లీడర్‌గా ఉప్పల శ్రీనివాస్ గుప్తా రాజకీయాలలో రాణిస్తూ రాష్ట్ర ప్రభుత్వంలో కూడా అధికారికమైన పదవి లభించిన ఎడల వైశ్య జాతికి ఇంకా ఎన్నో సేవలు కలుగుతాయని నిస్వార్థ సేవలో ముందు వరుసలో ఉన్న ఆర్యవైశ్య నాయకుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అని కొనియాడారు. ఒక నిస్వార్థ రాజకీయ సేవాగుణం గల ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు రాజకీయ, ప్రభుత్వ పదవులు వరించాలని ప్రత్యేక పూజా కార్యక్రమం చేయాలన్న ఆలోచన రావడం ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ దేవాలయ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి కలగడం ఇంత మంచి కార్యక్రమానికి మమ్ములను ఆహ్వానించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ భక్త బృందం సభ్యులు సిద్దిపేట యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు జిల్లాల ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : రైతులు పత్తి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటిం చాలని మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ్ కుమారి అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని వింజమూర్ గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ నుంచి లైసెన్స్ పొందిన దుకాణాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలని, బిల్లు తప్పకుండా తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, గడుముసిన విత్తనాలు కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వింజమూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం భాస్కర్ సునందకి

# పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానాలు

## ఎల్ఐసి టీం మాల్ దేవరకొండ బ్రాంచ్ ఆధ్వర్యంలో

చింతపల్లి, మేజర్‌న్యూస్ : పదవీ విరమణ సందర్భంగా టీం మాల్ .దేవరకొండ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏఏఓ గడ్డం భాస్కర్ సునందకి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాల్ బ్రాంచ్ మేనేజర్ ఏ.గోపాలరావు మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా ఎల్ఐసి కు సేవలు చేసి మాల్ బ్రాంచ్‌లో పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు చెప్పి గడ్డం భాస్కర్ సునంద ఏఏఓ దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో దేవరకొండ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, నూతన మేనేజర్ రాము చెవాన్, డివోలు, మాల్ దేవరకొండ బ్రాంచ్ సిబ్బంది, ఎల్ఐసి ఏజెంట్లు, గడ్డం భాస్కర్ సునంద బంధువులు స్నేహితులు, వారి కుటుంబ సభ్యులు, లియాపి నాయకులు తదితరులు ఉన్నారు. మాల్ బ్రాంచ్ కి చెందిన ఎల్ఐసి ఏజెంట్లు ఏఏఓ గడ్డం భాస్కర్ సునంద దంపతులను ఘనంగా సన్మానించారు.





# వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన డాక్టర్ వంగపల్లి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం లోని కాచారం కైలాసపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి వైశాఖమాస మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా ఇటీవల నూతన ప్రమాణ స్వీకారం చేసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ కార్యవర్గ కమిటీని, వాసవి యూత్ క్లబ్ కార్యవర్గ కమిటీని ఆహ్వానించి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. కార్యక్రమానికి హాజరైన వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్య శేఖర్ మాట్లాడుతూ ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇప్పటికీ కనీస రవాణా సౌకర్యం కూడా లేని ఇక్కడ గత మూడు దశాబ్దాల క్రితమే దేవాలయం నిర్మించి నిత్య పూజా కైంకర్యాలు నిర్వహించడం ఒక ఆర్యవైశ్యుడిగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి పూజారిగా ఉండడం ఆర్యవైశ్య నాయకుడిగా వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడిగా నేను గర్వపడుతున్నానని ఇప్పటికీ కనీస వసతులు రవణా సౌకర్యం లేని విధంగా ఉన్న ఈ దేవాలయం గత మూడు దశాబ్దాల క్రితం ఏవిధంగా భక్తులు వచ్చేవారో ఊహించుకుంటూనే ఆశ్చర్యంగా ఉందని ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి అప్పటినుండి భక్తులు రావడం అమ్మవారి దయవలేనని ఇంతటి బృహత్తరమైన కార్యక్రమానికి ఇంత అద్భుతమైన దేవాలయానికి మమ్మల్ని ఆహ్వానించడం మాకు ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ కోశాధికారి సిద్ధి నవీన్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు జిల్లా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కోశాధికారులు కొమరవెల్లి సంపత్, కాపర్తి సంతోష్ కుమార్, వాసవి క్లబ్ నాయకులు గంగిశెట్టి ఉమేష్ పడకంటి రవీందర్, సిరిపురం సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, గందె సంతోష్, తేరళ రాజు, సామ శ్రీధర్ తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు అర్థిక సహాయం చేసిన వెదిరే మేఘారెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన వీరమల్ల లావణ్య భర్త వీరమల్ల రాజు అనారోగ్యంతో బాధపడుతూ నల్గొండ ఆర్.కె. హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15000/- ఫోన్ పే ద్వారా పంపించి ఆర్థిక సహాయం చేసినారు. ఈ సందర్భంగా వీరమల్ల రాజు మాట్లాడుతూ కొంపల్లి గ్రామంలో ఏ పేదవాడికి కష్టం వచ్చిన సహాయం అందించే వెదిరే పూలమ్మ ఫౌం డేషన్ కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విత్తన కొనుగోలులో ఆఫర్లను చూసి రైతులు మోసపోవద్దు

- మండల వ్యవసాయ అధికారి సూదగానీ శ్రీనివాస్ గౌడ్
- విత్తన కొనుగోలు పట్ల రైతులకు అవగాహన సదస్సులు
- లైసెన్సు కలిగిన డీలర్‌ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి
- తప్పనిసరిగా బిల్లును ప్యాకెట్లను పంట అయిపోయేంత వరకు భద్రపరుచుకోవాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : విత్తన కొనుగోలులో కంపెనీలు పెట్టే ఆఫర్లను చూసి రైతులు మోసపోవద్దు అని మండల వ్యవసాయ అధికారి సూదగానీ శ్రీనివాస్ గౌడ్ రైతులను కోరారు.బుదవారం మండలంలోని సింగారం, చల్మెడ గ్రామాలలో వాన కాలంలో విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినారు. ముఖ్యంగా రైతులు ఒకే కంపెనీకి సంబంధించిన విత్తనాల మీద ఆధారపడవద్దన్నారు. వివిధ కంపెనీలకు సంబంధించిన అనేక రకాలైన బీటీ పత్తి విత్తనాలు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. రైతులు లైసెన్సు కలిగిన డీలర్స్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో లూజుగా అమ్మిన, ప్యాకెట్ల ద్వారా ఎవరైనా అమ్మిన వెంటనే వ్యవసాయ అధికారులకు తెలియపరచాలన్నారు.అట్టి విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు.తప్పనిసరిగా బిల్లును మరియు ప్యాకెట్లను పంట అయిపోయేంత వరకు భద్రపరుచుకోవాలని తెలియజేసినారు. రైతు సోదరులంత కచ్చితంగా వర్షపాతం 65 ఎంఎం నమోదు అయిన తర్వాత విత్తనాలు విత్తుకున్నట్టయితే మొల్క శాతం చాలా మంచిగా రావడానికి అవకాశం ఉంటది అన్నారు.ప్రస్తుతం రోహిణి కార్తీ ప్రారంభంలోనే కొంత మంది రైతులు పొడి దుక్కిలో విత్తనాలు పెట్టడం అనేది సరైన పద్ధతి కాదని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, పులిపల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాదగోని నరసింహ గౌడ్, వెల్మకన్నే వ్యవసాయ విస్తరణ అధికారి ఎండి.వాహిద్ ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 36,35,451.



# శుభకార్యంలో పాల్గొన్న ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తభావి గ్రామానికి చెందిన జబ్బు క్రిష్ణ యాదవ్ – ధనమ్మ దంపతుల పిల్లలు అంజలి, అఖిల్ యాదవులకు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం కొండమల్లేపల్లిలోని నల్గొండ రోడ్డులో తన నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వెంకటయ్య, యాదగిరి, చారి పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన చిన్ననాటి మిత్రునికి తోటి స్నేహితులు కలిసి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన జాగటి యాదయ్య ఇటీవల అనారో గ్యంతో మృతి చెందడంతో వారి చిన్ననాటి పదవ తరగతి మిత్రులు బుధవారం ఆయన కుటుంబ సభ్యులను కలిసి 50 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. అనారోగ్యంతో మృతి చెందిన తమ స్నేహితుడి యొక్క కుటుంబానికి తమవంతుగా ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబానికి బాసటగా నిలవడంతో వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని కలిసిన స్నేహితులలో వెంకటమ్మ, హనుమంతు,



శ్రీనివాస్, అంజయ్య, వెంకటరమణ, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ ఉన్నారు.

# స్టడీ సర్కిల్ తిరిగి ప్రారంబిద్దాం

## – శేక్ అమిద్ పాషా

భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి వాసులకు స్టడీ సర్కిల్ కొత్తకాదూ చారిత్రాత్మకంగా చూస్తే భువనగిరి కేంద్రంలో స్టడీ సర్కిల్‌లు ఏళ్లపాటు కొనసాగి, ఎన్నో చారిత్రాత్మక మలుపులకు నాందిగా నిలిచిన దాఖలాలు ఉన్నాయి. 1944లో భువనగిరిలో జరిగిన 11వ ఆంధ్రమహ సభ నిజాం పాలనకు వ్యతిరేఖంగా సాయిదపోరాటానికి పిలుపునిచ్చినది. నాగు మిత్రమండలి పేరుతో సంఘటితమైన యువకులే అ సభల నిర్వహణలో పాలుపంచుకున్నారు.ఆ మిత్రమండలి స్ఫూర్తితోనే 1990లో జైని మల్లయ్య గుప్తా మార్గదర్శకంలో సాహితి మిత్రమండలి ఏర్పాటై ఎన్నో సాహిత్య, సామాజిక కార్యక్రమాలు నిర్వహించినది. అంతేకాదూ మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలు ఊదిన “దగపడ్డ తెలంగాణ”సభ నిర్వహించి ఆ తరువాతి కాలంలో చారిత్రక పాత్ర నిర్వహించినది. సామాజిక అధ్యయన వేదిక సామాజిక సాహిత్య కార్యక్రమాలు కొనసాగించిన మారిన పరిస్దీతులు కారణంగా అంత ప్రభావ శీలంగా కొనసాగలేని స్దీతి ఏర్పాడినది. ఈ నేపద్యంలో భువనగిరి కేంద్రంగా బుద్దిజీవులుగా, సామాజిక నిబద్ధత ఉన్న పౌరులుగా స్టడీ సర్కిల్‌కు పూర్వ వైభవం తీసుకురావాలసిన అవసరం ఎంతైన కలదని, ఇందుకు గాను 2024జూన్–2వ తేదిన భువనగిరి పట్టణంలోని టైమ్స్ కళాశాలలో స్టడీ సర్కిల్‌కు పూర్వ వైభవం తీసుకురావడానికి సన్నాహక సమావేశం కలదని తెల్పారు. స్టడీ సర్కిల్ సన్నాహక కమీటి జి.గోవింద్, శ్రీనివాస చార్య, శేక్ అమిద్ పాషా కలరు.

# అక్రమంగా బెల్ట్ షాపులు నడిపితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై చందా వెంకటేశ్వర్లు

## - పలు గ్రామాల్లో బెల్ట్ షాప్‌లపై దాడులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : అక్రమంగా బెల్ట్ షాపులు నడిపితే కఠిన చర్యలు తప్పవు అని ఎస్సై చందా వెంకటేశ్వర్లు అన్నారు.బుదవారం మండలంలోని కొరటికల్, గూడపూర్, చీకటి మామిడి గ్రామాలలో అక్రమంగా బెల్ట్ షాపులు నడుపుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు.ఈ దాడులలో దొరికిన మద్యాన్ని సీజ్ చేసి షాప్ నిర్వహాకులపై కేస్ నమోదు చేసినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమంగా గ్రామాలలో ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాప్‌లు నడిపితే ఎంత వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.



# క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రభుత్వ ప్రోత్సాహం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 29): క్రీడల్లో రాణించే విద్యార్థులకు రాష్ట్రం ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం

**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేఎల్ఆర్**

ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు .కందుకూరు మండలం సాయిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఊటు ప్రేమ్ కుమార్ ఈ నెల 22 వ తేదిన మహరాష్ట్రలో నిర్వహించిన జాతీయ స్థాయిలో చిల్డ్రన్ క్యాడెట్ నేషనల్ లేవెల్ కిక్ బాక్సింగ్ 2024 పోటీలు అండర్-15 క్యాటగిరిలో ఊటు ప్రేమ్‌కుమార్, వరికుప్పల అభివర్షిత్ మెడల్స్ సాధించారు. ఈసందర్భంగా బుధవారం జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో కేఎల్ఆర్‌ను కలిసారు. క్రీడాకారులను తీర్చి దిద్దిన కోచ్ మల్లేష్, క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనభరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. భవిషత్‌లోఉత్తమ క్రీడాకారులుగా ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సబావత్ కృష్ణా నాయక్, మాజీ ఎంపీటీసీ సరొకొండ పాండు, గ్రామ అధ్యక్షుడు గాదే కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుండి అభయాంజనేయ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**★రెండు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి గ్రామస్థుల వినతి**

మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 29): మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో జూన్ 1, 2 తేదిలలో నాభిశిల బొడ్రాయి ఉత్సవ, అభయాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు గ్రామ తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్‌లు తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, గౌడ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్‌లతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్, సింగిల్‌విండో డైరెక్టర్‌లు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తమ గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ పునఃనిర్మాణం, బొడ్రాయి, నాభిశిల ఉత్సవాలు నిర్వహించి యేడాది పూర్తయిన సందర్భంగా గ్రామస్థులు ప్రథమ వార్షికోత్సవ వేడుకలను జరుపుకోనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేను ఆహ్వానించినవారిలో అందుగుల ఎంపిటిసి నేనావత్ భారతి గోపినాయక్, తాజా మాజీ వార్డుసభ్యులు రడంపల్లి రమేష్, గ్రామ నాయకులు



అందుగుల వెంకటయ్య ప్రజాపతి, దామర్ల వెంకటయ్య, అందుగుల శ్రీరాములు, మల్లేష్, తదితరులు ఉన్నట్లు తాజా మాజీ సర్పంచ్ జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌గౌడ్‌లు తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 29): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నాలుగు కోట్ల రూపాయల నిధులతో ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే అట్టి పనులను బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి

మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి సదర్ కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అనంతరం సబితా రెడ్డి మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కలుగుకుంట్ల చంద్రశేఖర రావు చొరవతో నియోజకవర్గంలో మొత్తం నాలుగు ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు మంజూరు కాగా అందులో రెండు మాత్రమే నిర్మాణ దశలో ఉన్నాయని ఒకటి బడంగ్పేట్ ది రెండవది తుక్కుగూడ ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు నాలుగు కోట్ల రూపాయల నిధులు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి మార్కెట్లను త్వరితగతిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, కోఆప్షన్ సభ్యులు నాయకులు పి. సంతోష్ కుమార్, తుక్కుగూడ మున్సిపాలిటీ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ యోగా శిక్షణ వైపు యువతను మళ్లించాలి

**★బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి**

బాలాపూర్ మేజర్ న్యూస్( మే 29):వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులలో ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరగడానికి సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించడానికి యోగా వైపు విద్యార్థులను మళ్లించాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. కర్మన్ఘాట్ లో ఉన్న లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్లో జూన్ 1వ తేదీ నుండి పదో తేదీ వరకు గురు నిలయం ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగాలో శిక్షణ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అందుకు సంబంధించిన బ్రోచర్లను కార్పొరేషన్ మేయర్ పారిజాతా రెడ్డి విడుదల చేశారు. యోగ ద్వారా మానసిక ప్రశాంతత సిద్ధించడమే కాకుండా శరీరం బలంగా దృఢంగా తయారు అవుతుందని అన్నారు. పది సంవత్సరాల క్రితం తాను నేర్చుకుని యోగా



స్వాధీన ద్వారా ప్రయోజనం పొందానని ఆమె తెలిపారు. ఈ వేసవి సెలవుల్లో చిన్నారులు ఈ శిక్షణలో పాల్గొనడం ద్వారా వారిలో మానసిక వికాసం పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ గురూజీ మాట్లాడుతూ... ధ్యానం ప్రాణాయ మానాలు సూర్య నమస్కారాలు విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనదలచిన వారు9603256572 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వధర్మయోగి శ్రీ ఇస్మాయిల్ గురూజీ, భూతపులి భాగ్యరాజు, దుగ్యాలను నరేందర్ రావు గురూజీ, గట్టు బాలకృష్ణ,గిరి, శ్రీనివాసు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల చెయ్యి రంజిత్‌రెడ్డిదే

**-ఓబీసీసెల్ మండల అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్**



చేవెళ్ల,మేజర్‌న్యూస్(మే 29) :చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తారని, చేవెళ్ల చెయ్యి రంజిత్‌రెడ్డిదే అని కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీసెల్ అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ....ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నా దృడ సంకల్పం రంజిత్‌రెడ్డి ఉన్నారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్దే నినాదంగా ఐదేళ్ల ఎంపీగా సేవలు అందించారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని, రంజిత్‌రెడ్డికి ఏ పార్టీల నుంచి పోటీ లేదని, మరోసారి లక్షకు పైగా మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటిల పథకాల్లో నాలుగు పథకాలు అమలు చేశారని, గ్యారంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని, మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి సత్తా చాటుతుందన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల సంక్షేమ కోసం పెద్దపీట వేసిందన్నారు. ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం ప్రారంభించడంతో పెద్ద ఎత్తున్న ఆనందపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి స్పష్టంగా కనబడుతుందన్నారు. రంజిత్‌రెడ్డికి ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈనెల 4న రంజిత్‌రెడ్డి గెలుపుతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకుంటారన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ రమేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 29): రాచులూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కేవీ, ఎలిమినేడు 33 కేవీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే పనుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. లేమూర్,గూడూరు, రాచులూరు, గుమ్మడవె ల్లి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని రైతులు, వర్తక, వాణిజ్యదారులు, వినియోగదారులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదాన్నరు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని కొనసాగించాలి

**- గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండలాధ్యక్షులు కమలేష్ యాదవ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 29): రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణి పథకాన్ని కొనసాగించి గొల్ల కురుమలను ఆదు కోవాలని గొర్రెలు, మేకల పెంప కందారుల సంఘం మాడ్గుల మండల అధ్యక్షులు కమలేష్ యాదవ్ కోరారు. గత ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలంలో గొల్ల కురుమలు సొసైటీలు ఏర్పాటు చేసి దాదాపు 2153 మంది సభ్యులుగా ఉన్నారని తెలిపారు. లిస్ట్ - ఏ లో 1081 అర్హులు కాగా 773 మంది గొర్రెల పంపిణీ పథకం ద్వారా లబ్ధి పొందారని, అదే విధంగా లిస్ట్- బి లో 1072 అర్హులు కాగా బ్రాహ్మణపల్లి గ్రామానికి 51, నర్సంపల్లి గ్రామానికి 15 మొత్తం 66 యూనిట్లు లిస్ట్ బిలో ఇచినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు బుధవారం కమలేష్‌యాదవ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ నాగిళ్ల 156 మంది, ఆర్కపల్లి 66 మంది డిడి లు కట్టినప్పటికి నేటికి గొర్రెల పంపిణీ కాలేదని తెలిపారు. గొల్లకురుమలు ప్రభుత్వానికి చెల్లించిన డీడీలను గొర్లకాపరులకు వాపస్ చేస్తున్నట్లు వదంతులు వెలువడుతున్నాయని, ఇట్టి విషయంలో ప్రభుత్వం స్పష్టతనివ్వాలని కమలేష్‌యాదవ్ కోరారు.

## కబ్జాకు గురైన భూదాన భూములను స్వాధీనం చేసుకోవాలి

**- ఆర్ శంకర్ నాయక్ డిమాండ్**



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్(29) :అన్యాక్రాంతమైన భూదాన భూ ములను స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర సర్వోదయ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ శంకర్ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో జనార్ష రియల్ ఎస్టేట్ సంస్థ సర్వేనెంబర్ 392 నుండి 404 వరకు గల సర్వే నెంబర్ లోని సుమారు 200 ఎకరాలు అక్రమంగా కబ్జాకు గురైనట్లు తెలిపారు. అలాగే బొంగులూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 14 లో ఐదు ఎకరాలు భూదాన భూమి అక్రమంగా కబ్జాకు గురైనట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే కబ్జాకు గురైన భూములపై సమగ్ర విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు కల్పించాలి




## ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ డిమాండ్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : వక్ఫ్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంతోపాటు న్యాయపరమైన అధికారాలు కల్పించాలని ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ చైర్మన్ సయ్యద్ ముఖ్తార్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ ఎండీ అజీజ్ పాషా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎం.ఏ.సిద్ధిఖీతో కలిసి ఆయన మాట్లాడుతూ జంట నగరాలు, జిల్లాల్లోని స్మశాన వాటికలు దాదాపు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. 20 కి.మీ దూరంలో ఉన్న హైవేల వెంబడి 100 ఎకరాల వక్ఫ్ భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టణ ప్రాంతాలు, అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఇళ్లు లేని పేద ముస్లింలకు 100 చదరపు గజాల వక్ఫ్ భూమి కేటాయించాలని కోరారు. మొత్తం వక్ఫ్ భూమిని భూ కబ్జాదారులు, ఆక్రమణదారులు మాత్రమే వినియోగిస్తున్నారని అన్నారు. మైనారిటీ శాఖలన్నీ నిపుణులైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్‌ను అమలు చేసి వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు ఇవ్వాలన్నారు. అలాగే చాలా కాలంగా కబ్జాలో ఉన్న వక్ఫ్ ఆస్తులను భూ కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన రూ. 5 లక్షల కోట్ల విలువైన వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షించాలన్నారు. తెలంగాణ వక్ఫ్ బోర్డుకు న్యాయపరమైన అధికారాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కమిషనరేట్ ఏర్పాటు, పర్మినెంట్ సిఇఓ మైనారిటీల సంక్షేమంలో అవసరమైన ఉత్తర్వులు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.కె.రబ్బానీ, ఎండీ.దస్తగిరి, ఎండి.ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారి పోలియో బాధితుడికి కామినేని ఆస్పత్రిలో గుండెమార్పిడి




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశం లోనే తొలిసారిగా ఒక పోలియో బాధితుడికి ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా గుండెమార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన 45 ఏళ్ల భాస్కర్ వృత్తిరీత్యా టైలర్. అతడు తీవ్రమైన గుండెవ్యాధి తో బాధపడుతున్నాడు. గత మూడేళ్లుగా అతడి పాక్షిక పోలియో కారణంగా పరిస్థితి మరింత విషమించింది. దాంతో హైదరాబాద్ లోని ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి రాగా..ఇక్కడి గుండెమార్పిడి విభాగాధిపతి, కన్సల్టెంట్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ విశాల్ వి. ఖంటే, కన్సల్టెంట్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్, కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ రాజేశ్ దేశ్‌ముఖ్ తదితరులతో కూడిన బృందం ఈ అసాధారణ శస్త్రచికిత్సను విజయవంతం చేసింది. ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాల సామర్థ్యాన్ని ఇది నిరూపించింది. భాస్కర్ గుండె సమస్య వల్ల గుండె సరిగా కొట్టుకోకపోవడం, రక్తసరఫరా తగినంతగా లేకపోవడంతో పలురకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దాంతో అతడికి తప్పనిసరిగా గుండెమార్పిడి చేయాల్సి వచ్చింది. ఇందుకు దాదాపు ఐదు గంటలకు పైగా సమయం పట్టింది. బ్రెయిన్ డెడ్ అయిన ఒక వ్యక్తి గుండెను దానం చేసేందుకు ఆయన కుటుంబసభ్యులు ముందుకు రాగా,భాస్కర్ పాత గుండెను తీయడం, కొత్తదాన్ని అమర్చడం, దానికి రక్తనాళాలు, ఇతర నరాలను అత్యంత కచ్చితత్వంతో అనుసంధానించడం ఇదంతా చాలా సంక్లిష్టమైన ప్రక్రియ. ఈ అసాధారణ శాస్త్రచికిత్స గురించి డాక్టర్ విశాల్ వి. ఖంటే మాట్లాడుతూ,"శస్త్రచికిత్స విజయవంతం కావడంతో భాస్కర్ వేగంగా కోలుకుంటున్నాడు. అతడి రోజువారీ కార్యకలాపాలు క్రమంగా చేసుకోగలుగుతున్నాడు. గతంలో తీవ్రమైన అలసట కారణంగా మంచానికే పరిమితమైన అతడు ఇప్పుడు తగిన దూరాలు నడవగలుగుతున్నాడు. సాధారణ జీవితంలోకి తిరిగి అడుగు పెడతాడు. అయితే, శస్త్రచికిత్స అనంతరం భాస్కర్‌ను నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది,కొత్త గుండెను శరీరం తిరస్కరించకుం డా ఉండేందుకు మందులు వాడుతుండాలి. అతడి పరిస్థితిని మా బృందం నిరంతరం పరిశీలిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా కామినేని ఆస్పత్రుల సీఓఓ డాక్టర్ గాయత్రీ కామినేని మాట్లాడుతూ, "ఇప్పటివరకు కిడ్నీ, కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలకు పెట్టింది పేరైన కామినేని ఆస్పత్రిలో ఇప్పుడు విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు కూడా చేయడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. ఈ శస్త్రచికిత్స విజయం మా ఆస్పత్రి వైద్య సామర్థ్యాలను సగర్వంగా ప్రదర్శిస్తుంది. ఈ శస్త్రచికిత్సలో పాల్గొన్న కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్లు డాక్టర్ విశాల్ ఖాంటే, డాక్టర్ రాజేశ్ దేశ్‌ముక్, చీఫ్ కార్డియాక్ ఎనస్థెటిస్ట్ డాక్టర్ సురేష్‌కుమార్ ఎసంపల్లి, కన్సల్టెంట్ ఎనస్థెటిస్ట్ డాక్టర్ రవళి సాడే, సుశిక్షితులైన ఐసీయూ సిబ్బంది, నర్సింగ్ బృందం అందరూ ఇందులో చాలా కీలక పాత్రలు పోషించారని తెలిపారు. కామినేని ఆస్పత్రిలో అత్యంత నిపుణులైన వైద్యులు తనకు ఒక సరికొత్త జీవితాన్ని అందించారని భాస్కర్ ధన్యవాదాలు తెలిపారు. వాళ్ల నైపుణ్యం, నిబద్ధత లేకపోతే తాను ఈ కష్టం నుంచి కోలుకునేవాడిని కానన్నారు. వైద్యులు సూచించిన మందులు కచ్చితంగా వాడుతూ, ఎప్పటికప్పుడు వచ్చి చూపించుకుంటానని తెలిపారు.

# బాలల్లో ఉత్తమ సాహిత్య సృష్టికి ప్రోత్సాహం అందించాలి



## - సారస్వత పరిషత్తు సమ్మేళనంలో వక్తలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :బాలల్లో పాఠ్యాంశాల అధ్యయనంతో పాటుగా ఉత్తమ సాహిత్య సృష్టికి ప్రోత్సాహం అందించడం తక్షణ కర్తవ్యం అని వక్తలు అన్నారు.తెలంగాణ సారస్వత పరిషత్తు డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెండు రోజుల 'మాతృమూర్తి కోడూరు శాంతమ్మ స్మారక బాల సాహిత్య సమ్మేళనం' బుధవారం ప్రారంభమైంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అరచేతుల్లోకి అందడం వల్ల మంచి కన్నా దుష్పరిణామాలే ఎక్కువగా సంభవిస్తున్నాయని కూడా ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిలో బాలల్ని,యువతను మాతృభాష ,సాహిత్యం, కళలు, సంస్కృతి, మానవీయ మూల్యాల వైపు మళ్లించడానికి సాహిత్యమే సోపానమవుతుందని అన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాంతా– వసంతా ట్రస్టు అధ్యక్షులు పద్మభూషణ్ డాక్టర్ కే ఐ వరప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సమ్మేళనాన్ని ప్రారంభించారు. ప్రవాహంగా కళ్ళముందున్న మాధ్యమాల అంశాల నుంచి బాలల దృష్టి మానవ ధర్మాలు, సత్ప్రవర్తన, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అభిమానం వైపు మళ్ళించాలని, ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించేందుకు తెలంగాణ సారస్వత పరిషత్తుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ బాలలకు కథ,కవిత వంటి అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి రచనాభిరుచి వైపు ప్రోత్సాహం అందించామని, బాల సాహిత్య వికాసానికి ఇతోధికమైన కృషిని అందించే దృష్టితో రెండేళ్లుగా నిర్వహిస్తున్న బాల సాహిత్య సమ్మేళనాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటుగా ఈ రాష్ట్రాల వెలుపల నుంచి కూడా రచయితలు , ఉపాధ్యాయులు బాలసాహితీవేత్తలు పాల్గొంటున్నారని తెలిపారు.

విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ప్రసంగిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి బాల సాహిత్య వికాసం ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు.

పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ సుమారు 200 మంది తెలుగు ఉపాధ్యాయులు, బాలసాహితీవేత్తలు, రచయితలు, బాల సాహిత్య వికాసానికి కృషి చేస్తున్న సంస్థల ప్రతినిధులు సమ్మేళనంలో పాల్గొం టున్నారని తెలిపారు.ప్రముఖ బాలసాహితీ వేత్త గరిపెల్లి అశోక్ సమన్వయకర్తగా వ్యవహరిం చారు.రోజంతా జరిగిన సమ్మేళనంలో 'బడిలో తెలుగు భాష', 'బాల సాహిత్యం– పత్రికలు ','బాలసాహిత్య ప్రమాణాలు'మొదలైన అంశాలపై సదస్సులు, చర్చాగోష్టులు జరిగాయి.పరిషత్తు ఈ సందర్భంగా బాలల కోసం ప్రచురించిన 'భాషా సాహిత్య వైభవం', 'ఆరోగ్యం –విజ్ఞానం',5 సంపుటాల పిల్లల కథలను అతిథులు ఆవిష్కరిం చారు.సమ్మేళనం రేపు కూడా కొనసాగుతుందని తెలిపారు.

## తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రికి వినతి పత్రం అందజేసిన పారామెడిక్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉక్కుల



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు దామోదర రాజనర్సింహ్మా నీ బుధవారం తెలంగాణ కమిటీ పారామెడిక్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉక్కుల ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రధానంగా ఆర్ఎంపి, పిఎంపి ల పైన తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు నిలిపి వేయుట మరియు కమ్యూనిటి పారామెడిక్ శిక్షణ పునఃరుద్ధరించాలని కొరుతూ వినతి పత్రాన్ని అందించారు. మేము గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో వైద్యం చేస్తున్నాము. గత కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత డా?రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ %+శీ.చీశీ%.1273 తేది. 06-10-2009 నాడు ఇచ్చి కమ్యూనిటి పారామెడిక్ శిక్షణ, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో వేయి గంటల శిక్షణ మాకు ఇచ్చినారు. బి.ఆర్.ఎస్. ప్రభుత్వం (టి.ఆర్.ఎస్) వచ్చిన తరువాత ఆ %+శీ% ను ప్రక్కన పెట్టి ట్రైనింగ్ నిలిపివేసి కొత్తగా జి.ఓ. నెం. 428, తేది 29-06-2016 ను ఇచ్చి ట్రైనింగ్ చేయమని అంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా సంఘం తీర్మాణం మేరకు శిక్షణ తీసుకోలేదు. ఆ యొక్క జి.ఓ. లో కొన్ని మార్పులు చేయమని గత ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూనే ఉన్నా పట్టించుకోక కాలయాపన చేసినారు. గత ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోక, మాకు శిక్షణ ఇవ్వలేదు. సర్టిఫికెట్స్ కూడా ఇవ్వలేదు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆర్ యం పి , పిఎంపి ల సమస్యలను తీరుస్తామని మ్యానిఫెస్టోలో పొందుపరచడం చూసి చాలా సంతోషంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి సపోర్టు చేసి పార్టీ గెలుపులో పాలు పంచుకున్నామన్నారు. మా యందు దయతలిచి మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి విషయంలో పునరాలోచించి, మాకు శిక్షణ ఇచ్చి, మా పరిధిలో మేము వైద్యం చేసుకొనుటకు అనుమతి ఇవ్వగలరని కోరారు.

# గ్లోబల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థులు అదుర్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్: వినూత్న వ్యాపార భావనలే లక్ష్యంగా అమెరికాలోని మసాచుసెట్స్‌కు చెందిన బాబ్సన్ కాలేజ్ నిర్వహించిన వార్షిక పోటీలలో మహీంద్రా యూనివర్శిటీ విద్యార్థులు అదుర్స్ అనిపించారు. ఈ పోటీలలో ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. 'ది బాబ్సన్ కోలాబరేటివ్ గ్లోబల్ స్టూడెంట్ ఛాలెంజ్ 2024'లో 20 దేశాలలోని 25 పాఠశాలల నుంచి 2,414 మంది విద్యార్థులు పాల్గొన్నారు.'హార్వెస్టెడ్ రోబోటిక్స్' అనేది అధునాతన లేజర్‌లు, రోబోటిక్స్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా రైతులకు రసాయన రహిత కలుపు నిర్వహణ పరిష్కారాన్ని అందించడం ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ బృందం రెండో స్థానాన్ని సంపాదించింది. ఈ బృందంలో రాహుల్ ఆరెపాక, ప్రణవ్ మొగ్లీ, సాయి ఫణి, సంజయ్ ప్రమోద్, అతిన్ సకీర్‌లు ఉన్నారు.'ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేడూరి మాట్లాడుతూ ఈ అవార్డులు మా విద్యార్థుల ప్రతిభ, అంకితభావం, వినూత్న ఆలోచనలకు నిదర్శనమన్నారు. మహీంద్రా విశ్వవిద్యాలయంలో సృజనాత్మకత, సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహించే వ్యవస్థాపక వాతావరణాన్ని పెంపొందించడానికి అంకితభావంతో ఉన్నామన్నారు. ప్రపంచ వేదికపై మా విద్యార్థులు సాధించిన ఈ విజయం విద్యలో శ్రేష్ఠత, ఆవిష్కరణల పట్ల మా తిరుగులేని నిబద్ధతను తెలియజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ (సీఈఐ) ప్రొఫెసర్, హెడ్ డాక్టర్ రాజ్‌కుమార్ ఘటాటే మాట్లాడుతూ ఈ ఛాలెంజ్‌లో మా విద్యార్థులు రాణించడం, మా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. సీఈఐ మార్గదర్శకత్వం ఈ యువ ఆవిష్కర్తలను విజయపథంలో నడిపించడంలో కీలకపాత్ర పోషించిందన్నారు.

పన్ను ఎగవేతలో

# ఫస్ట్ ప్లేస్ అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ

- ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న ఫ్యాక్టరీ ఆగడాలు
- రెండు రోజుల క్రితం బయటపడ్డ ఎటువంటి అనుమతులు లేని బ్లాక్ బి బిల్డింగ్ ఫ్యాక్టరీ స్కూల్ బాగోతం
- ఇప్పుడు గత 6 సంవత్సరాలగా అనుమతులు లేకుండా, టాక్స్‌లు కట్టకుండా నిర్మించిన లేబర్ కాలనీ
- లికిత పూర్వకంగా కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని జిల్లా అధికారులు
- పేరుకే నోటీసులు, ఎంక్వయిరీలు తర్వాత అంతా మామూలే
- జిల్లాస్థాయిలో పెద్ద ఎత్తున ముడుపులు అందినట్లు గ్రామంలో ముచ్చట్లు
- చరవాణిలో సైతం అందుబాటులోకి రాని చింతలపాలెం మండలం ఎంపిఓ






చింతలపాలెం, మేజర్‌న్యూస్ : చింతలపాలెం మండల కేంద్రంలో గల అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆగడాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. గత రెండు రోజుల క్రితం బయటపడ్డ స్కూల్ బాగోతం ఇప్పటికీ దాని మీద ఎటువంటి చర్యలు లేవు పేరుకు నోటీసులు ఎంక్వయిరీలు ఇంతలోనే మరొకటి బయటకు వచ్చింది ఎటువంటి గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా గత ఆరు సంవత్సరాలు పైగా అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ పక్కన లేబర్ కాలనీ మూడు ఎకరాలకు పైగా నిర్మించి ఇటువంటి టాక్సు అనుమతులు లేకుండా దర్జాగా నిర్వహిస్తున్నారు. ఇట్టి విషయాన్ని జిల్లా అధికారులకు లికిత పూర్వకంగా ఇచ్చిన ఎటువంటి యాక్షన్ జరగలేదని ఇకనైనా టాక్స్ రికవరీ నోటీసు జారీ చేసి గ్రామ పంచాయతీకి పూర్తి టాక్స్ కట్టేలా చర్యలు తీసుకొని గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించాలని చింతలపాలెం ప్రజలు కోరుకుంటున్నారు.

***కంప్లైంట్ దారుడు, వి.సంజీవ రెడ్డి***

చింతలపాలెం మండలం సిమెంట్ ఫ్యాక్టరీ యొక్క అక్రమ కట్టడాల గురించి జిల్లా స్థాయి అధికారులు వరకు లిఖిత పూర్వకంగా తీసుకెళ్లాలని వారి నుంచి ఎటువంటి ఎంక్వైరీ కాని జరగలేదని జిల్లా స్థాయి అధికారులకు కంప్లైంట్ ఇచ్చే 40 రోజులు అవుతుంది. కానీ యాక్షన్ మాత్రం నిల్ అనుమతులు లేకుండా కట్టే ఫ్యాక్టరీ యాజమాన్యానికి అయితే పూర్తి అనుకూలంగా ఉన్నారని అదే రెసిడెన్షియల్ ఇల్లు అయితే నోటీసులు మీద నోటీసులు జారీ చేసేవారని జిల్లా స్థాయి అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి అప్పుడు గాని వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది అని అన్నారు.

## టీజేయు మండల అధ్యక్షునిగా గట్టికొప్పుల శ్రీనివాస్



భువనగిరి(మోటకొండూరు), మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ మోటకొండూరు మండల అధ్యక్షునిగా గట్టికొప్పుల శ్రీనివాస్‌ను నియమిస్తు నియామరపు పత్రంను జిల్లా అధ్యక్షులు షానురూ బాబా అందజేసారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ మహలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో యూనియన్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గట్టికొప్పుల శ్రీనివాస్‌ను అందరు కలసి ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుని శాలువాత, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు మాటలాడుతు తనపై పూర్తి నమ్మకంతో తనకు మండల అధ్యక్ష పదవిని అందించిన జిల్లా అధ్యక్షులు షానుర్ బాబాకు ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు. రాబోయో రోజులలో మండల పరిదిలోని యూనియన్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి రావలసిన వాటిని జిల్లా అధ్యక్షుడితో కలసి పోరాటాలు నిర్వహిస్తామని తెల్పారు. మండల కమీటి ఎన్నుకొవడం జరిగినది. వారిలో ఉపాధ్యక్షులుగా నర్సింగ్‌రావు, కార్యదర్శిగా మల్లేష్, సహయ కార్యదర్శిగా కంది చంద్రకళ, కోశాదికారిగా సయ్యద్ అక్బర్, కార్యవర్గ సభ్యులుగా నవీన్, నాగరాజు, పాషాను ఎన్నుకున్నారు.

## జీవో నెంబర్ 1ని ఉల్లంగిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### తెలుగు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదగోని నరేందర్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : జీవో నెంబర్ 1ని ఉల్లంగిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని తెలుగు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదగోని నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. బుదవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జివో నెంబర్ 1లో ప్రైవేటు పాఠశాలలకు సంబందించి స్పష్టంగా విద్యా శాఖ అనేక నియమ నిబంధనలను పొందుపరిచిందని తెలిపారు. ఫీజులు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ టై,బెల్ట్ వంటి అంశాలను నిశితంగా పొందుపరిచారని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో అదే పాఠశాలకు సంబంధించిన పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను ఇతర వస్తువులను పాఠశాల ఆవరణలో విక్రయాలు చేయరాదని స్పష్టంగా అదేశాలున్నాయన్నారు. కానీ ఆ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో వేలాది రూపాయలు ఫీజుల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి వసూళ్లు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి జిల్లా వ్యాప్తంగా తక్షణమే అన్ని పాఠశాలలో చేపట్టాలని నిబంధలను ఉల్లగింస్తున్న విద్యా సంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



## నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

### మండల వ్యవసాయ అధికారి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఫెర్టిలైజర్ యజమానులు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి పుష్పలత అన్నారు. బుధవారం ఆమె మండలంలో పలు ఫర్టిలైజర్స్ షాప్లను తనిఖీ నిర్వహించి మాట్లాడారు. రైతులకు కల్తీ విత్తనాలు అమ్మితే ఉపేక్షించేది లేదన్నారు. అక్కడున్న స్టాక్ రిజిస్టర్, రసీదు, ఇన్ వాయిస్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు లైసెన్స్ పొందిన దుకాణంలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె సందర్భంగా రైతులకు సూచించారు.

## హత్య కేసులో నిందితుడుకి జీవిత ఖైదీశిక్ష

హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం 19.04.2024 నాడు రాజవరం గ్రామంలో చెర్వు వద్ద జరిగిన అంగోత్ హనుమ హత్యలో నిందితుడు రాజవరం గ్రామానికి చెందిన సుద్దబోయిన లింగయ్యకు నల్గొండ స్పెషల్ ఎస్సీ/ఎస్టీ కోర్ట్ జీవిత ఖైదు విధించటం జరిగింది. ఈ కేసు విచారణ అధికారులు భోజ్య నాయక్(యస్.ఐ), సుభాష్ చంద్ర బోస్(డి.ఎస్.పి), పి.పి శ్రీనివాసులు, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ శేఖర్.